# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో మరువకొమ్మ కాలనీ ప్రొడక్షన్ వాల్ నిర్మిస్తాం

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ



**అనంత పురం జూలై 23 నవ భూమి** :అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో మరువకొమ్మ కాలనీ రూపురేఖలు మారనున్నాయని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా 21వ డివిజన్ మరువకొమ్మ కాలనీ నందు స్థానిక టిడిపి నాయకులతో కలసి సాకే లక్ష్మీనరసింహ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యర్యంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో అనంతపురం నగరం రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే మరువకొమ్మ కాలువకు ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తున్నారన్నారు. కాలనిలో చాలా సంవత్సరాలు నివాసులు ఏర్పాటు చేసుకుని ఉన్నామని, వీటికి ఇళ్ల పట్టాలు లేవని తెలిపారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాట ప్రసాద్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఇళ్ల పట్టాలు మంజూరు చేయనున్నట్లు సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ లు శివకుమార్, నాగరాజు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఆత్మీయ కలయిక





**అమలాపురం. జూలై24 .నవ భూమి. ప్రతినిధి** :క్రైస్తవులు సన్మార్గంలో నడుస్తు అనాధులకొరకు రోగులకొరకు వారు చేపడుతున్న సేవలు అభినందనీయమని అమలాపురం డి ఎస్పి వై ఆర్ ప్రసాద్ అన్నారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జనపల్లి ప్రాంతము నందు బెతస్థ చర్చిలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్. ఆత్మీయ కలక కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు వైద్య సేవలు అద్భుతంగా చేపడుతున్నరన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యజ్జల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మోహన్ కుమార్ కాటన్ మాట్లాడుతూ బిషప్ ఐక్యతతో అనేకమైన కార్యక్రమాలు చేపడుతున్నారని వీటిని మరింతగా పెంచాలన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేసారు. క్రైస్తవులు పేదలకు చేస్తున్న సేవలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమం లో నవీన్ జోసెఫ్ స్టీఫెన్ విక్టర్ నంద ఏసు బాబ్జి ప్రసాద్ సామ్యూల్ ఎస్ ఎన్ పాల్ ఏసు పాదం పాల్గొన్నారు .రాష్ట్ర బిషప్స్ కొరకుప్రార్ధన చేయడం జరిగిందని సందర్భం తెలిపారు.

# అప్పనపల్లి లైన్‌మెన్ మృతి



**మామిడికుదురు .జూలై23. నవభూమి:** మామిడి కుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో విద్యుత్ లైన్మెన్ గా పనిచేస్తున్న బిళ్ళ. ఆనందరావు ఆదివారం రాత్రి అప్పనపల్లిలో విద్యుత్ పనుల నిమిత్తం వెళ్లి పనులు పూర్తి చేసుకుని మార్గ మధ్యలో ఏటిగట్టు రోడ్డుపై పడిపోవటంతో గాయాలు తగలడంతో ఈ విషయం తెలుసుకొని తోటి లైన్మెన్లు హుటాహుటిన అమలాపురం సాయి విశ్వాస్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు అక్కడ ఆయన చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఆయన మృతితో అప్పనపల్లిలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వేగేశనకు ధన్యవాదాలు

## ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు





**బాపట్ల - నవభూమి** : గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు. ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు లేని నిరుపేదలకు చేతి పంపులు వేయుటకు మండల పరిషత్ నిధుల నుండి గ్రామానికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు. ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా చేతి పంపులు లేని నిరుపేదలను గుర్తించుట కొరకు తానే స్వయంగా ఇంటింటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించటం జరుగుతుంది అని తెలియ జేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకోవటం, నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సహాయం చేయటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు తెలిపారు. తన సెగ్మెంట్ లో నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తో పాటు ఎంపీపీ యారం వనజ, ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు లకు కూడా ఎంపీటీసీ సభ్యులు తాంద్ర ధన్యవాదాలు తెలియ జేశారు.

గ్రామంలో బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా స్వయంగా తానే తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టిన ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తారు అని ప్రజలు అభినందిస్తూ కొనియాడటం విశేషం. ఇంటింటికి తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు తో కలిసి టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్న, నాయకులు దొడ్డక షరీఫ్ యాదవ్, కార్తీక్, పులుగు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రావినూతల అనిల్, అలీబాబు, పంచాయతీ వార్డు మేంబర్ బాపట్ల పద్మ మొదలగు వారు పాల్గొన్నారు .

# అంతర్వేదిలో ఫిషింగ్ హార్బర్ కార్యాచరణ

## రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్




అమలాపురం . జూలై23.( నవభూమి ప్రతినిధి):అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తిస్థా యిలో నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ రూపొం దించ డం జరిగిందని రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మినీ ఫిషింగ్ హార్బర్ 14 మంది కమిటీ సభ్యులకు వివరించారు. బుధవారం అమలాపురం లో కలెక్టర్ కార్యాలయం నందు కమిటీ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వ హించి హార్బర్లో పూర్తిస్థాయి వసతు ల కల్పనకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలపై కమిటీ సభ్యులతో సమీ క్షించారు. ఈ సంద ర్భంగా గౌరవ శాసనస భ్యులు మాట్లాడుతూ మినీ హార్బర్ కు నీటి వసతి కోసం రూ 30 లక్షల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పల్లిపాలెం నుండి పైప్లైన్ ద్వారా సరఫరా చేయాల్సి ఉందన్నారు. మినీ హార్బర్ కు వెళ్లే అప్రోచ్ రోడ్డును నరేగా అనుసం ధానంతో మెటీరియల్ కాంపోనెంట్ కింద సిసి రోడ్డు రూ 20 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మౌలిక సదుపా యాలు పూర్తిస్థాయి లో కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పైబడి పడవలు రాకపోక లు సాగించి చేపల ఉత్పత్తి ఎగుమతి దిగు మతి లావాదేవీలు జరిగి మత్స్య కారుల జీవనోపాదులు మెరుగుపడ తాయన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుండి సింగపూరు బెంగుళూరు గోవా హైదరాబాదు ముంబాయి, కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగు మతి అవు తున్నాయన్నా రు. విద్యుత్ సరఫరాకై రూ. 19.5లక్షలు అంచనా వ్యయంతో రెండు కిలోమీటర్ల మేర ఎల్టి లైన్ నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించ డం జరిగిం దన్నారు. ఈ యొక్క బేసిక్ వసతులు కల్పించిన ఎడల రోజువారి 200 పైబడి మాస్ స్కేల్లో హార్బర్ కు చేరి మ త్స్య సంపద లావాదేవీలను నిర్వహించేందుకు వెసుల పాటు కలుగుతుందన్నారు. చేపల వేటకు సంబంధించి మత్స్యకార పడవలకు రాయితీతో కూడిన పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ఏజెన్సీ ముందుకు వచ్చిం దన్నారు ఈ మినీ హార్బర్ కు పూర్తిస్థాయి వసతులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని హార్బర్ కు రోజువారి పడవ ల రాకపోకలకు సం బంధించి బెర్తింగ్ చార్జీలు షాపుల అద్దెలు వసూలు చార్జీలు, వంటి అంచనాలను రూపొందించడం జరిగిందని నెలకు షాపులు నిర్వహణ అద్దెలు ,బోటింగ్ బెట్టింగ్ చార్జీలకు సంబం ధించి యాక్టివిటీ అంతటికీ సుమారుగా రూ 10 లక్షలు రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని కమిటీ అభిప్రాయ పడిందన్నారు జిల్లాలో 62 ట్రాన్స్ పాండర్స్ మేకనైజ్డ్ బోట్లకు కమ్యూనికేషన్ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెక్యూరిటీ నిర్వహణ ఆపరేషన్ క్యాం టీన్ నిర్వహణ అంశాలకు సంబం ధించి ప్రభుత్వ పరంగా బేసిక్ పెట్టుబడి పెట్టాల్సిందని అదేవిధంగా ఏజెన్సీలు కూడా కొంతమేర బేసిక్ పెట్టుబడులు పెట్టా లని దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ అన్ని అంశాలను క్రోడీక రించి నిర్వహణకు సంబంధించి న విధివిధానాలను రూపొందించడం జరుగు తుందని కలెక్టర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. తదుపరి ఒక ఏజెన్సీకి నిర్వహణ సెక్యూ రిటీ ఆపరేషన్ బాధ్యతలను అప్పగిస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి ఆర్డీవో కే మాధవి మత్స్య శాఖ జెడ శ్రీనివా సరావు ఏడి వర్ధన్, ఆర్డ బ్ల్యూఎస్ డీఈ పద్మనాభం ఎస్పై శాస్త్రి, అంత ర్వేది పాలెం సర్పంచ్ ఓడుగు శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు కోలాటి నరసింహ స్వామి ఆచార్యులు కమిటీ సభ్య లు డివిజన్ స్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పయ్యావుల కేశవ్.. అనుకున్నది సాధించి చూపారు

- హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను అనుకున్న వంద రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి
- వెడల్పు పనుల పూర్తితో 1,450 క్యూసెక్కుల నుంచి 3,400 క్యూసెక్కులకు పెరగనున్న కాలువ నీటి ప్రవాహం సామర్థ్యం
- ఉరవకొండ నియోజకవర్గంలోని రాగులపాడు లిఫ్ట్‌కు చేరుకున్న కృష్ణా జలాలు.. అక్కడి నుంచి నేడు ఉదయం జలాలు విడుదల
- కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చిన హెచ్ఎన్ఎస్ఎస్ రైతులు, నాయకులు, అధికారులు..





**అనంతపురం, జులై 23 నవభూమిబ్యూరో**

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనుకున్నది సాధించి చూపించారు. తాము అధికారంలోకి వస్తే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపడతామని మాట ఇచ్చి.. చెప్పినట్టుగానే అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాలువ వెడల్పు పనులను మొదలుపెట్టించారు. ఆ తర్వాత పనులను ఈ సీజన్లోనే ఎన్నడూలేని విధంగా కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి.. ఇరిగేషన్, రెవెన్యూ, ఏపిఎస్ఈబి, హెచ్ఎన్ఎస్-ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ వాయువేగంతో పనులు పూర్తి చేసేలా మంత్రి పయ్యావుల కేశవ్ అనునిత్యం దృష్టి సారించారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. ఈ సీజన్లో కాలువలో నీరు ప్రవహించే సమయానికల్లా మేజర్ పనులను పూర్తి చేయడంతో నీరుపారేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయింది. ఈ సీజన్లోనే కాలువలో 3,450 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించగా, అందుకు అనుగుణంగా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు కూడా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా వెడల్పు పనులను పూర్తి చేశారు. గతంలో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో 1,300 నుంచి 1,400 క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తుండగా, వెడల్పు పనులు పూర్తి కావడంతో 3,200 నుంచి 3,450 క్యూసెక్కుల నీరు కాలువలో ప్రవహించే అవకాశం ఉందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను కేవలం వంద రోజుల్లోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని, జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి పనులను పూర్తి చేయడం జరిగిందని ఎస్ఈ తెలిపారు. వీటితోపాటు తూములు ద్వారా చెరువులకు నీరు ఇవ్వడానికి కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈనెల 17వతేదీన నంద్యాల జిల్లా మాల్యాల పంపుహౌస్ వద్ద కృష్ణా నీటి ఎత్తిపోతలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా నీరు అనంతపురం జిల్లా సరిహద్దుల్లోకి మంగళవారం చేరగా, అదేరోజు సాయంత్రం ఉరవకొండ నియోజకవర్గంలోని ఛాయపురం గ్రామం వద్ద నీరు నియోజకవర్గంలోకి ప్రవేశించడం జరిగింది. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామం వద్దనున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలో వెడల్పు పనులను ఈ ఏడాది మే 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పరిశీలించి ఈ సీజన్లోనే వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించి పనులపై నిత్యం తాను ఎక్కడ ఉన్న హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ వెడల్పు పనులపై సమీక్ష నిర్వహిస్తూ నీరు వచ్చేలోపే పనులు పూర్తి చేయాలని చెబుతూ అధికారులతో, సంబంధిత కాంట్రాక్టర్లతో పనులు చేయించారు. జూలై నెలలోనే వర్షాలు వచ్చే సమయానికల్లా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పూర్తి చేయడంపై అధికారులు కూడా దృష్టి సారించి జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయించారు. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయి. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఉరవకొండ నియోజకవర్గ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బుధవారం రోజు వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి మూడు మోటార్ల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, నాయకులు స్విచ్ ఆన్ చేసి 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి ఉరవకొండ నియోజకవర్గం ద్వారా జీడిపల్లి జలాశయానికి చేరుకోనున్నాయి. జీడిపల్లి జలాశయం వద్ద 216.300 కిలోమీటర్ వద్ద ఇన్ఫాల్ రెగ్యులేటర్ వద్ద గురువారం నీటికి జలహారతి నిర్వహించడం జరుగుతుందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ తెలిపారు.

# తీర ప్రాంత గ్రామాల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల - నవభూమి** : తీర ప్రాంత గ్రామాల రైతులు ఆందోళన చేందాల్సిన అవసరం లేదని రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు భరోసా ఇచ్చారు. కర్లపాలెం మండలంలో కట్టవాద పరిధిలో రైతుల ఆందోళనపై ఎమ్మెల్యే స్పందించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికను తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి కొందరు దళిత నాయకులు ఎమ్మెల్యేను కలిసి స్వయంగా ఈ విషయమై విన్నవించారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయితి కట్టావాద, నర్రావారిపాలెం, మంత్రికట్టవ గ్రామాలల్లోని రైతులకు సుమారు 500 ఎకరాల సాగుభూమి కలిగియున్నారు. అక్కడి లిఫ్ట్ ద్వారా పంపింగ్ చేసుకొని పంట పొలాలు సాగు చేసుకుంటున్నారు. దశాబ్ద కాలం క్రితం రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇటీవల ఆ ట్రాన్స్ఫర్‌ను అధికారులు తొలగించిన విషయమై రైతుల్లో ఆందోళన వ్యక్తం అయింది. మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ పరిస్థితి మీద ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. రైతుల పరిస్థితిపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సానుకూలంగా స్పందించారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. పంట పొలాలకు నష్టం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులతో మాట్లాడారు. ఇందులో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతులకు నష్టం జరిగే ఏ ఒక్క చర్యను కూడా సమర్థించబోమని వెల్లడిరచారు. నరేంద్ర వర్మ ఇచ్చిన భరోసాతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునే విధంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందించిన తీరు పట్ల ఆయా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# చినపులుగువారిపాలెంలో రచ్చబండ కార్యక్రమం



**బాపట్ల - నవభూమి** : వైఎస్ఆర్సిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నాయకత్వంలో మండలంలోని గణపవరం పంచాయతీ చినపులుగువారిపాలెంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు అధ్యక్షతన బాబు షూరిటీ-మోసం గ్యారంటీ,రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ,వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు,వైఎస్ఆర్సీపీ నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి,దేవరకొండ రమేష్,నాగలక్ష్మి,ఆట్ల నాగేశ్వరరెడ్డి,షేక్ తాజ్,పి.నాగరాజు రెడ్డి, పులుగు స్వామి రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పి.4 బంగారుకుటుంబాలకు సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

## :జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి** : బాపట్ల జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద బంగారుకుటుంబా లకు సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో పి.4 కార్యక్రమంపై అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద గుర్తించిన బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయం చేయాలో సానుకూ లంగా సహాయం చేయడానికి అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఆయన చెప్పారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు జీవనోపాదులు కల్పించడానికి బ్యాంకు రుణాలు, గేదెలు, గొర్రెల పెంపకం తదితర కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన చెప్పారు. ఈనెల 25వ తేదీలోగా బంగారు కుటుంబాల వివరాలు మరియు మార్గదర్శకుల వివరాలను తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు చెప్పారు. బంగారు కుటుంబాలకు కావలసిన సౌకర్యాలను యాప్ లో నమోదు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి అనంతరాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం





**అనంతసాగరం నవభూమి** : అనంతసాగరం మండలం లోని బొమ్మవరం అగ్రహారం , చిలకలమర్రి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా వ్యవసాయ అధికారిణి ఈ.శైలజకుమారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, వరి పంట లో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరించారు. ఉద్యాన శాఖ అధికారి సిహెచ్. రాజ శేఖర్ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు ఉచితంగా ఇస్తున్నామని, ఎరువులు కింద ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.2100 లెక్కన 4 సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బొప్పాయి, మల్చింగ్ , డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు కూడా సబ్సిడీ లో ఇవ్వడం జరుగుతుందని,బొప్పాయి లో వైరస్ నివారణకు హైమోథాక్షమ్ 0.5 గ్రాములు లీటర్ నీటికి స్ప్రే లేదా ఇమిడా క్లోప్రిడం ఫిప్రోనిల్ ఎకరాకు 70-80 గ్రాములు స్ప్రే చేయాలని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారిణి . కృష్ణవేణి, వి ఏ ఏ లు మల్లికార్జున, ప్రశాంతి పాల్గొన్నారు, రైతులు పాల్గొన్నారు.


# బాపట్ల జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై నిషేధం, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

**- రైతులు సహకరించాలి :కలెక్టర్ వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి :** జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది బ్లాక్ బర్లీ పంట సాగును పూర్తిగా నిషేధించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే రైతులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మురళి అధ్యక్షతన, మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రైవేట్ బయ్యర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది కంపెనీల హామీలతో రైతులు అధికంగా బ్లాక్ బర్లీ సాగు చేశారని తెలిపారు. అయితే కొనుగోలు సమయంలో కొన్ని కంపెనీలు వెనకడుగు వేసిన నేపథ్యంలో, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గతంలో డిమాండ్‌కు మించి సాగు జరగడం వల్ల మార్కెట్‌లో ధరలు గణనీయంగా పడిపోయాయని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో బ్లాక్ బర్లీ పంట సాగు చేయకూడదని, ఇది పూర్తిగా నిషేధితమని పునరుద్ఘాటించారు. నర్సరీలలోనూ బ్లాక్ బర్లీ నారు సాగు చేయటం నిషేధమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరు సాగు చేస్తే, వ్యవసాయ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడంతో పాటు నేరుగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

## సైబర్ నేరగాళ్లు అకౌంట్లో డబ్బులు దోచేశారు




**కోసిగి జులై 23 (నవభూమి)** తన అకౌంట్లో డబ్బులు దోచేశారని బాధితుడు లక్ష్మీనారాయణ తెలిపాడు. మండల పరిధిలోని ఆర్లబండ గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఇటివలే ఎస్బిఐ క్రెడిట్ కార్డులో డబ్బులు ఉండడం జరిగింది.ఎస్బిఐ క్రెడిట్ కార్డు లో ఎక్కువగా పెనాల్టీ పడదని తనకు ఒక లింకు పంపించడం జరిగిందని ఆ లింకు ఓపెన్ చేస్తే తనకు పెనాల్టీలు గానీ , అదనపు ప్రాసెసింగ్ ఫీజులు గాని ఎటువంటివి ఉండవని చెప్పడంతో బాధితుడు తన ఫోన్లో వచ్చిన లింకును ఓపెన్ చేశాడు ..దీంతో వెంటనే సాయంత్రానికల్లా 18,599 తన అకౌంట్ నుండి డబ్బులు మాయమైనట్లు బాధితుడు తెలిపాడు. రోజురోజుకు సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని , అధికారులు స్పందించి ఇలాంటి మోసాలను అరికట్టాలని బాధితుడు తెలిపాడు. విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశాడు. మొన్న కోసిగిలోనా,నేడు ఆర్లబండ లో జరగడంతో ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 24న జిల్లా సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**కోసిగి జులై23 (నవభూమి):**కోసిగి మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ కర్నూలు జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగు ఆర్భాటాలు ప్రాధాన్యమిస్తూ ప్రజల పరిపాలన మరిచిపోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు కర్నూలు జిల్లాలో పెండింగ్ లో ఉన్న వేదవతి,కుంద్రేవుల ఆర్డీఎస్,ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కూటమి ప్రభుత్వం అత్యధికంగా వలసలు వెళుతున్న ప్రజలను రైతులను పట్టించుకోవడంలేదని,అన్నారు ఇచ్చిన హామీలను నిరుద్యోగ భృతి 3 వేలు రూపాయలు, మహిళలకు 1500 రూపాయలు, రైతు భరోసా, కూడా అమలు చేయని కూటమి ప్రభుత్వంపై ప్రజలను రైతులను కార్మికులను విద్యార్థి యువజనలను చైతన్యవంతం చేయడానికి ఆగస్టు 9,10,11, తేదీలలో జరుగు సిపిఐ కర్నూలు జిల్లా మహాసభలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దకడబూరు మండలం కార్యదర్శి వీరేష్ ప్రజా సంఘాల నాయకులు డిహెచ్పిఎస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓంకార్ స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మండల ఉపాధ్యక్షులు సంతోష్ రవి రైతు సంఘం నాయకులు ఈరన్న, కోడి ఈరన్న, రాముడు, నాగప్ప, ఏఐవైఎఫ్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పకృతి సేద్యంతో పండించిన పంటలు ఆరోగ్యానికి మేలు: కలెక్టర్ మహేష్





**అమలాపురం జూలై 23: (నవ భూమి ప్రతినిధి):**ప్రకృతి సేద్య. తో పండించిన ఆహార ఉత్ప త్తులు ఆరోగ్యానికి ఎంతో మేలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని వక్కలంక గ్రామం లో జీవామృతం ఆవు మూ త్రం, పేడతో తయారుచేసే ఘనజీవామృతాల తయారీ కేంద్రాన్ని ఏపీ సీ ఎన్ ఎఫ్ ఫ్లాట్స్ ను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందుల వాడ కానికి ప్రత్యామ్నా యంగా జీవామృతం వేప కషాయా లను తయారు చేసిన వాటి ని వాడడం ద్వారా ఆరోగ్య %శీ% తమైన ఉత్పత్తులను పొందవచ్చునన్నారు. ప్రకృతి ప్రకృతి వ్యవసాయం పురుగుమందులు మరియు రసాయన ఎరువులు ఉప యోగించకుండా నేల తన శక్తిని గరిష్టంగా వినియోగిం చేలా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన నాణ్యమైన పంటలను సమృద్ధిగా ఉత్పత్తి చేయడానికి ఒక ప్రకృతి సేద్య వ్యవసాయ పద్ధతి అన్నారు.స్థానికంగా జీవామృత కషాయాలను పెద్ద మొత్తంలో తయారు చేసి రైతులకు 2,5,10 లీటర్ల విక్రయిస్తున్న ఘనజీవా మృత కషాయ కేంద్రంలో ఉత్పత్తులు తయారీ విధానాలను ఆయన పరిశీలించారు. ఎనీ టైం కూరగాయలు ఆకుకూరలు పండించే విధానాలను పోస్ట్ మాన్సూన్ డైరెక్ట్ షోయింగ్ మిశ్రమ పంటల సాగు ద్వారా 40 రోజులలో పచ్చిరొట్ట ఏపుగా పెరిగి నేలలో దున్నిన యెడల మంచి ఎరువుగా తయారీ అయ్యి ప్రకృతి సేద్య పు సాగు చేసినట్లయితే ఆరోగ్యకరమైన సేంద్రియ ఉత్ప త్తులను ఆర్జించవచ్చునని ఆయన సూచించారు. ఆ దిశగా కూడా అభ్యుదయ రైతులు ముందుకు రావాలని తద్వారా ఒకవై పు భూసారం మెరుగుపడు తుందని మరోవైపు ప్రజలకు ఆరోగ్య కరమైన సేంద్రియ ఉత్పత్తులు లభిస్తాయన్నా రు జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువులు, ద్రావణాలు, కషాయాలను ఏ రైతుకు ఆ రైతు స్వయంగా తయారు చేసుకోవటం చాలా కష్టసా ధ్యమైన పని అని. నిన్నటి వరకు రసాయనిక వ్యవ సాయంలో వాడే ఎరువులు, పురుగుమందులు వంటి ఉత్పాదకాలన్నీటినీ కొని వినియోగించడానికి అల వాటు పడిన రైతులు ఇప్పుడు అన్నీ ఎవరికి వారు తయారు చేసుకోవటం కష్టమేనన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి జీవామృత కేంద్రాలు స్థాపిం చబడడం శుభ పరిణామ మన్నారు.అందుకే ప్రకృతి సేద్యంలో వాడే ఘనజీ వామృతం, జీవామృతం వంటి అన్ని రకాల ఉత్పాద కాలను తయారు చేసి జీవామృత కేంద్రాలు విరివిగా స్థాపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు చినబాబు వ్యవసాయ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం

## పార్టీ బలోపేతమే లక్ష్యం






**అనంత పురం జూలై 23 నవ భూమి :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శి , అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అనుబంధ విభాగాల ప్రాధాన్యత, కమిటీల నిర్మాణం వంటి కీలక అంశాలపై పలు సూచనలు చేశారు. ...కమిటీల నిర్మాణమే బలమైన పార్టీకి పునాది %-% సజ్జల రామకృష్ణారెడ్డి...
అనుబంధ విభాగాలన్నీ ప్రత్యేక దృష్టితో ముందుకెళ్లాలని, ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా జరగాలని, ఎక్కడా పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.అనుబంధ విభాగాలు బలంగా ఉన్నప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామని, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌తో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉంటేనే ప్రజల్లో పార్టీ ఇమేజ్ బలంగా వెళ్లగలదని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం కమిటీల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుండి 18 లక్షల మంది కార్యకర్తల బలగం సిద్ధమవుతుందన్నారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతానికి ఉపయోగపడేలా ఉండాలని, బాధ్యతలు పొందిన వారు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కమిటీలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, క్రియాశీలకంగా పనిచేయగలవారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. “మరోసారి మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం మనందరి లక్ష్యంగా ఉండాలి” అని ఆయన వ్యాఖ్యానించారు.అనుబంధ విభాగాల సమన్వయంతో పార్టీని బలోపేతం చేద్దాం ఆలూరు సాంబశివారెడ్డి...అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేయాలని, పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. తాను అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లనున్నానని, పార్టీకి ప్రస్తుతం 30 అనుబంధ విభాగాలు ఉన్నాయని, ఇవన్నీ స్థానిక సమస్యలపై స్పందించాలన్నారు. ప్రజల తరఫున నిలబడే కార్యక్రమాలను రూపొందించుకోవాలని, అవి మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నెలకు ఒక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి లేదా జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలన్న దానిపై అందరూ చర్చించి ముందుకు వెళ్లాలని తెలిపారు.కమిటీల నియామకంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని, వీలైనంత త్వరగా నియామక ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఈ నెలాఖరులోపు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులను ఖరారు చేయాలని, ఆగస్టు నెలాఖరులోపు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. “ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్తు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం అవసరం” అని స్పష్టంగా తెలిపారు.

### చంద్రబాబు ముఖ్యమంత్రితో దళిత గ్రామంలో

# అభివృద్ధి చేసింది నేనే ఎమ్మెల్యే ఆనందరావు









**ఉప్పలగుప్తం (నవభూమి):**అమలాపురం నియోజకవర్గం,ఉప్పలగుప్తం గ్రామం,కామరాజు పేటలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఇంటింటి ప్రచారం చేశారు అయితే ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గత నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కామరాజుపేటకి పక్కన కొత్తచెరువు గ్రామానికి40వాటర్ ట్యాంక్ ఇచ్చిన ఘనత నాదే సిసి రోడ్డు వేయించాను మరలా నేను గెలిచి ఏడాదిలో కిలోమీటర్ తరు రోడ్డు వేయించిన ఘనత అదృష్టం నాకే దక్కింది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఉపముఖ్యమంత్రి మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉండటంవల్ల బడుగు బహినీల వర్గాలు అభివృద్ధి చేయడం ఎంతో కృషి చేస్తానని కొనియాడారు అనంతరం ఇంటింటి తిరిగి తొలి అడుగు కార్యక్రమంలోమా గ్రామానికి మంచి అభివృద్ధి చేశారంటూ హారతులతో ఆనందరావు అభినందించారు ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల మెట్ల రమణబాబు ఈ కార్యక్రమం ఉప్పలగుప్తంమండల టిడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, ఉప్పలగుప్తం సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులుచిక్కంకాసు జనసేన సీనియర్ నాయకులు ఇసుక పట్ల రఘుబాబు మండల ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, వానపల్లి పాలెం సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెద్దబాబు, నీటి సంఘం అధ్యక్షులుమోటూరి రవిశంకర్ చిక్కం పెద్దబ్బులు, రవణం మధు, పేయ్యల దుర్గారావు చీకట్లయేసుబాబు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ,మాజీ ఉప సర్పంచ్ సలాది, శ్రీనివాసరావు, మధుర ప్రతాప్, అరిగెల నరేష్, తాళ్ల శ్రీను,ఎంపీటీసీ సభ్యురాలు తాళ్ళ లలిత రవి, విద్యా కమిటీ చైర్మన్ జనిపల్లి ప్రవీణ్, మల్లాడి రమణ,కడలి శ్రీను, బొక్క బుజ్జి, గుత్తుల సూరిబాబు, దోనిపాటి శ్రీనివాసరావు, తాళ్ల నాగరాజు, చిల్లా నాగరాజు, పులిదిండి మధుబాబు,దాసరి సత్యనారాయణ, తాళ్ళ రాజు, కుంచె మోహన్, కుంచె రాజేష్, మధుర శ్రీను, పేయ్యల దుర్గాప్రసాద్, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## నాణ్యమైన మద్యం అంటూ రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే

**-వేధించేందుకే మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్**

**-మైనార్టీ నేతల విమర్శ**





**అనంత పురం జూలై 23 నవ భూమి :**దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్,మహిళా నాయకురాలు కమార్ తాజ్ లతో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని విమర్శించారు.ఎలాంటి అవినీతి మచ్చలేని 3 సార్లు ఎంపీగా వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై ఆధారాలు లేకున్నా అక్రమ కేసు పెట్టారన్నారు.లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నారని,వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్ లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్ కు ఆస్కారం ఎక్కడ ఉందన్నారు.నేడు కూటమి నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,24 గం. లు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్ముతూ,విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిట దోచుకుంటు స్కామ్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారని,జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడం లేదని విమర్శించారు.కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నటకమే ఈ అక్రమ అరెస్టులు అని విమర్శించారు.లేని మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్ట్ చేసుకుంటూ పోతున్నారన్నారు.ఎల్లో మీడియా చంద్రబాబు దర్శకత్వంలో జరుగుతున్న అరెస్ట్ లేనని విమర్శించారు.
రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్,కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,అభూ సాలెహా,కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్ ,ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా,నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్ ,గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్ ,మహబూబ్ బాషా ,ఆదామ్,అబ్బాన్,నిజాం,ఆసిఫ్,హుస్సేన్ పీరా,తబ్రేజ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ కృషి చేయాలి

**జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్**





**బాపట్ల - నవభూమి :** బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర గౌడ్ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీటిని వినియోగిస్తున్నారని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావడం వలన వారు వ్యక్తిగతంగా నష్టపోవడంతో పాటు సమాజంలోనూ తీవ్రమైన దుష్పరిణామాలు, ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలోను పోలీసులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై సమస్యాత్మక ప్రాంతాల్లోనూ,విద్యాసంస్థల్లోనూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాల ల్లోనూ,కళాశాలలోనూ,ఉన్నత విద్యా సంస్థల్లోనూ విద్యార్థులు ఆకర్షణలకు గురై మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా నిరంతరం అవగాహన, పర్యవేక్షణ కోసం పోలీస్ శాఖ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోనూ, పంచాయతీ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతోను ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలపై యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేలా విద్యాసంస్థల్లో ఫ్లాష్ మాబ్లు, ర్యాలీలు వివిధ రకాల పోటీలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ మత్తు పదార్థాలు బస్సులలో రవాణా జరగకుండా రవాణా శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలను విక్రయించే వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు విద్యాసంస్థల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని డి ఎడిక్షన్ సెంటర్లో చికిత్సతో పాటు, అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి ఏ రూపంలో ఉన్న అది ఎక్కడి నుండి వస్తున్నది, దానిని నిర్మూలించే ఉద్దేశంతో ఈగల్ అనే ఆపరేషన్ సంస్థను రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని క్రైమ్ డి.ఎస్.పి జగదీష్ నాయక్ తెలిపారు. దీనికి అధికారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అందరి సహకారంతో జిల్లాలో 2022 నుండి 2025 సంవత్సరం వరకు మొత్తం 73 కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు. జిల్లాలో 64 మంది గంజాయి సరఫరా చేసేవాళ్ళు, 275 మంది గంజాయిని అమ్మే వాళ్ళుగా గుర్తించడమైనదని తెలిపారు. గంజాయి ముఖ్యంగా ఒరిస్సా, అల్లూరి సీతారామరాజు జిల్లా, రామచంద్రాపురం నుండి జిల్లాకు వస్తుందని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో గంజాయి సరఫరా, అమ్మే వాళ్ళు స్టువర్ట్ పురం, చీరాల ప్రాంతంలో ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా నుండి జాతీయ రహదారి 16 వెళుతుందని, జాతీయ రహదారిపై మార్టూరు వద్ద ఉన్న టోల్ ప్లాజా దగ్గర నిరంతరం తనిఖీలు చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో 14 యాంటీ గంజాయి టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణాను పట్టుకోవడం జరుగుతుందని జిల్లాలో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల్లో 38 మందిని పదేపదే నేరం చేసేవారిగా గుర్తించడమైనదని అన్నారు. పాఠశాలలో ఈగల్ ఆపరేషన్ సేవ్ జోన్ క్రింద ఈగల్ క్లబ్ టీంలు ఏర్పాటు చేసి, పాఠశాల సమీపంలో 100 మీటర్ల దూరంలో టీ షాపులు,సిగరెట్ షాపులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టీ షాపుల్లో సిగరెట్ షాపుల్లో, గంజాయి చాక్లెట్ రూపంలో ఉన్నాయా లేదా అని చూడాలన్నారు. ఇప్పటివరకు 451 చలానాలు కట్టించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో ఏమైనా ఇండ్లు ఖాళీగా, వదిలివేసి ఉంటే అక్కడ లైట్లు, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ క్రైమ్ తెలిపారు. డ్రగ్స్ హాట్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే రైళ్లు కూడా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, కొంటున్న సదరు వ్యక్తుల వివరాలను 1972 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అట్లు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు.మాదకద్రవ్యా నివారణ కమిటీ సభ్యులు మాదకద్రవ్యాల వినియోగ నివారణపై వారు చేపట్టిన చర్యలను, అవగాహన కార్యక్రమాలను, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ కు వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు మెడికల్ షాపులో దొరికే స్ట్రజిన్ వంటి మందులను ఎక్కువ మోతాదులో తీసుకుంటున్నారని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కువ మోతాదులో మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అధికారికి బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పోర్టు అధికారి బివిఎం మూర్తి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, వికలాంగుల సంక్షేమ అధికారి సువార్త, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, షాడో స్వచ్ఛంద సంస్థ ఎన్జీవో రాజా సాల్మన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ అంశాలు,పనితీరును వేగవంతం చేయాలి



**బాపట్ల - నవభూమి :** రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ అంశాలు,పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్పులు చేర్పులను ఈనెల 25వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి నీటి తీరువా వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. ఇళ్ల స్థలాలకు వచ్చిన దరఖాస్తుల్లో ఎంతమందికి భూమి అందజేయగలరో,లేదో తగు వివరములను అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు వాటిని క్రమబద్ధీకరణ చేయుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.ప్రతి గ్రామంలో స్మశానవాటికల కొరకు స్థలాలను గుర్తించాలని, ప్రభుత్వ భూములు అందుబాటులో లేనియెడల ప్రైవేటు భూములను గుర్తించి, వాటికి చెల్లించే ధరలను నిర్ణయించి, ప్రతిపాదనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఏ ఒక్క గ్రామంలో కానీ, కాలనీలో కానీ స్మశాన వాటికలు లేవనే ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

## పౌరుషానికి ప్రతీక ప్రకాశం




**బాపట్ల - నవభూమి :** ఆంధ్రుల దైర్య సాహసాలకు,పౌరుషానికి ప్రతీక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం అని ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డివిఆర్ మూర్తి అన్నారు.ఆయన చూపిన తెగువ జాతీయస్థాయిలో ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపును, కీర్తి ప్రతిష్టలను ఆర్జించి పెట్టిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘమైనదన్నారు.ఆయన త్యాగం నిరూపమానమైనదన్నారు. ఆయన సాహసం అవధులు లేనిదని వివరించారు. లక్షలు అర్జించినా,చివరకు దుర్భర దారిద్ర్యాన్ని ఆయన అనుభవించారని చెప్పారు.అర్థ శతాబ్ది పాటు తెలుగు వారి రాజకీయాలను ఆయన శాసించారన్నారు. ఆయన జీవితం, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు.బుధవారం ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ,ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంయుక్తంగా నిర్వహించిన స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి,ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ అధ్యక్షులు టి.మోహన్ రావు,కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డబ్ల్యూ ఏ జి కె మూర్తి, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు,రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు బివి రత్న గుప్త,నాయకులు యూ వి రామారావు విశ్రాంత అధ్యాపకులు శాంతారామ్,బార్ అధ్యక్షులు అవినాష్,సీనియర్ సిటిజన్స్ సభ్యులు బందా బాబు,న్యాయవాదులు భానుప్రకాష్,కె.రవి బాబు,సీతారామాంజనేయులు,చలపతి రావు చిత్రకారుడు జి వి, మానం అప్పారావు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు గర్నెపూడి వెంకటేశ్వర్లు,అబ్దుల్ కలాం, ఇక్కుర్తి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై విజయ్ కుమార్




**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో వాహనాలను ఎస్సై విజయ్ కుమార్ బుధవారం తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల ద్రోహి ఎంఎస్ రాజు

- రిజర్వేషన్‌లో గెలిచి దళితులను పట్టించుకోని ఎమ్మెల్యే అతడు
- మూడు పార్టీలతో జతకట్టి ముక్కీమూలిగితే నీకొచ్చిన మెజార్టీ 300
- నీ గెలుపు కూడా సందేహాస్పదమే.
- దళిత బాలికకు న్యాయాలని కోరితే మొరుగుతున్నావ్
- 5 బస్సులు కాదు.. 100 బస్సులు పెట్టి పోలీసులు అడ్డుకోకుండా చూడు
- అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగుతూ దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తావా?
- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు
- హోంమంత్రి జిల్లా దాటే వరకు మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్ట్ చేయించావ్?



**అనంతపురం, జూలై 23 నవ భూమి బ్యూరో**

"ఎస్సీ, ఎస్టీలు ప్రజాప్రతినిధులైతే దళితులు, గిరిజనులకు న్యాయం జరుగుతుందని రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్ వల్ల ఎంతో మంది పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దళితులకు అన్యాయం జరిగితే న్యాయం చేసే దిశగా ఆలోచించకుండా అదే దళిత, గిరిజన నాయకులపై సన్నాసులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. దళితులకు న్యాయం చేయలేని ఎంఎస్ రాజు దళిత ద్రోహి" అని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై సామూహిక లైంగిక దాడి చేశారు. మూడు రోజుల క్రితం ఆ బాలిక మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతపురం సర్వజనాస్పత్రిలో ఉన్న బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, యువజన విభాగం నాయకులు వెళ్తే పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. నెల రోజుల నుంచి కనీసం ఆ బాలిక హెల్త్ బులెటిన్‌ను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే హోంమంత్రి అనిత మడకశిర పర్యటనకు వస్తున్నారని తెలిసి బాలికకు న్యాయం చేయడం కోసం మంత్రి పర్యటనను అడ్డుకుంటామని పిలుపునిచ్చాం. అయితే అగ్రవర్ణాలు వేస్తున్న బిస్కెట్లకు రుచిమరిగిన ఓ కుక్క వాళ్ల మోచేతి నీళ్లు తాగుతూ మొరుగుతోంది. వైసీపీ ఎస్సీ, ఎస్టీ నాయకులు దళితులకు న్యాయం చేయాలని పిలుపునిస్తే సన్నాసులు అంటూ మాట్లాడాడు. పైగా ఈ జిల్లాలో ఎవరూ లేరా? అనంతపురం నుంచి వస్తున్నారు? అన్నాడు. బస్సులను కూడా మేం పంపుతాం రావచ్చు అని అన్నాడు. మేం ఒక్కటే అడుగుతున్నాం..! నీది అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం. అక్కడ (మడకశిరలో) టీడీపీలో నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరని నీకు టికెట్ ఇచ్చారా? అక్కడ ఓ నాయకుడు నామినేషన్ వేసిన తర్వాత లాబీయింగ్ చేసుకుని టికెట్ తెచ్చుకున్నావు. చివరకు మూడు పార్టీలతో కలిస్తే ముక్కిమూలిగి 300 ఓట్లతో గెలిచావు. ఆ గెలుపు కూడా సందేహాస్పదమే. ఫలితాలు వెల్లడించిన రోజు అక్కడ వైసీపీ అభ్యర్థి ఈరలక్కప్ప గెలిచినట్లు చెప్పి ఆ తర్వాత నిన్ను ప్రకటించారు. దళిత బాలికకు అండగా ఉంటూ హోంమంత్రి పర్యటనను అడ్డుకుంటామని మేం చెప్పగానే ఎన్నడూ లేని విధంగా మా నాయకులను అర్ధరాత్రి నుంచే ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారు? హోంమంత్రి జిల్లా దాటే వరకు రాత్రి 9 గంటల వరకు గృహ నిర్బంధంలోనే ఉంచారు. ఫ్రీగా బస్సులు పెడతానని అంటున్నావ్.. 5 బస్సులు కాదు.. 100 బస్సులు పెట్టు. దళిత బాలికకు అన్యాయం జరిగిన ఏడుగుర్రాలపల్లి పర్యటనకు మీ పోలీసులు, మీ ఎస్పీతో అనుమతి ఇప్పించు. ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులంతా వస్తాం. 100 బస్సుల్లో ఒక్క సీటు ఖాళీగా ఉన్నా ముక్కు నేలకు రాస్తా..! ఎక్కడైనా సరే మమ్మల్ని పోలీసులు అడ్డుకుంటే నీ ముక్కు నేలకు రాస్తావా? పైగా మా పార్టీ అఫిషియల్ పేజీలో మేం ధర్నా చేసిన పోస్టుపై కామెంట్ చేశానని చెబుతున్నావ్.. నీ అఫిషియల్ పేజీలో నువ్వు మాపై మాట్లాడిన వీడియోకు ఎలాంటి కామెంట్స్ వస్తున్నాయో చూసుకో..! ఈ రోజు ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ప్రశ్నించలేని, న్యాయం చేయలేని పరిస్థితిలో నవ్వు ఉన్నావ్.. దళితుల పక్షాన నిలబడకుండా అగ్రవర్ణాల తొత్తుగా మారావు. ఎస్సీ, ఎస్టీల ఓట్లతో రిజర్వేషన్‌లో గెలిచి అదే దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తున్నావు" అని సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు..

వైసీపీ హయాంలో న్యాయం చేశాంలివైసీపీ హయాంలో అనంతపురంలోని అశోక్‌నగర్‌కు చెందిన దళిత యువతిపై అఘాయిత్యం జరిగితే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచాలని సాకే చంద్రశేఖర్ గుర్తు చేశారు. అప్పట్లో మహిళా కమిషన్ చైర్మన్ సదరు యువతి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబంలో తల్లికి శాశ్వత ఉద్యోగం కల్పించారని తెలిపారు. ఐదెకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ఎక్స్‌గ్రేషియా కూడా అందజేశామన్నారు. కానీ నేడు అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్యకు గురైనా.. రామగిరి మండలంలో దళిత బాలికపై అఘాయిత్యం జరిగినా ప్రభుత్వం ఆదుకోలేదని మండిపడ్డారు. దళిత బాలిక కేసులో 14 మందిని అరెస్ట్ చేశామని చెబుతున్నారని, అరెస్టులతో బాలికకు న్యాయం చేసినట్టా? అని ప్రశ్నించారు. బాలిక తల్లికి మతిస్థిమితం లేదని, ప్రస్తుతం ఆ బాలిక, ఆమెకు పుట్టిన బిడ్డకు మంచి భవిష్యత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

**హామీలు అమలు చేయకుంటే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి**

ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కూటమి ఎమ్మెల్యేల ఇళ్లను యువజన విభాగం ఆధ్వర్యంలో ముట్టడిస్తామని సాకే చంద్రశేఖర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు, అరెస్టులు చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, ఎస్సీ సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు అంజి, వైసీపీ నగర కార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.





## వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు వేగవంతం చేయాలి

**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**


**అనంతపురం, జులై 23 నవ భూమి:** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వ భూముల కేటాయింపులు వేగవంతంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, సివిల్ సప్లైయిస్, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డీఎస్ఓ, తహసిల్దార్ లు, ఆర్ఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీఐఐసీ, అన్న క్యాంటీన్లు, జడ్జిల కాంప్లెక్స్ లు, రైల్వే ప్రాజెక్టులు, నెడ్ క్యాప్, మైనర్ ఇరిగేషన్, ఎన్.హెచ్544డి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూములను గుర్తింపు, కేటాయింపులను వేగంగా చేపట్టాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన అందజేయాలని, ఈ విషయమై ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. హౌస్ సైట్ దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సివిల్ సప్లైయిస్ పరిధిలో ఈనెల 25వ తేదీ నాటికి ఎంఎల్ఎస్ పాయింట్లకు సరకుల రవాణా పూర్తి చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో 37 శాతం స్టాక్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, మిగిలినది రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని, ఎంఎల్ఎస్ పాయింట్లను ఆర్డీఓలు తనిఖీలు చేయాలన్నారు. ఈ విషయమై నిత్యం మానిటర్ చేసి నిత్యవసరాల సరుకుల రవాణా వెంటనే పూర్తి చేయాలని, 26వ తేదీ నుంచి సరుకుల పంపిణీ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సిఎస్డిటిలు, తహసిల్దార్లు ఎఫ్.పి షాపులను తనిఖీలు చేయాలన్నారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులతో జీరోపావర్టీ పీ4పై సమీక్ష నిర్వహించారు. పీ4పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కార్యక్రమం కింద మార్గదర్శకులను గుర్తించడం, బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం చేయాలని, ఇందులో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావాలని ఆదేశించారు.లిఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నా విజయానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటా

**-కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటా**
**-రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ**
**-కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి**

**నెల్లూరు,జులై 23,(నవభూమి)::** తెలుగుదేశం పార్టీని నమ్ముకొని.. సార్వత్రిక ఎన్నికల్లో తన వెంట నడిచి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సొంత నిధుల నుండి కార్యకర్తలకు ఏటా 10 కోట్లు లెక్కన 5 సంవత్సరాలకు 50 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.. అందులో భాగంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుండి బుధవారం 175 మంది 45 లక్షలు రూపాయల చెక్కులను మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో కలిసి గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నగర సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నామని..ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు సెరవేగంగా జరుగుతున్నాయన్నారు.స్వీపింగ్ మిషన్ లతోనే ఇకపై రోడ్లు శుభ్రం చేస్తామన్నారు.28 స్వీపింగ్ మిషన్ లను కార్పొరేషన్ కి ఇవ్వటం జరిగిందని..సిటీ లో 5వేల మందికి ఇంటిపట్టాలు ఇప్పించాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. మంచినీటి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని..డిసెంబర్ కల్లా సంగం బ్యారేజ్ నుంచి ప్రతీ ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు.డ్రైన్ల మరమ్మత్తులు,కొత్తడ్రైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని,50 కోట్లతో మేజర్ కెనాల్స్ రివిట్ మెంట్ పనులు ప్రారంభిస్తున్నామని,అభివృద్ధి పనుల్లో ఆక్రమణ దారులకు ఎవరూ ఒత్తాసు పలకొద్దని మంత్రి తెలిపారు.ఖజానా ఖాళీ అయినా అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు..ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు , మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి,కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు .



# డబుల్ ఇంజిన్ సర్కారుకు తిప్పలు తప్పవు

?కూటమికి ప్రధాన ప్రతిపక్షం ఎర్రజెండానే
?ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం
? వైసీపీకి ఇచ్చిన తీర్పే రేపు కూటమి వంతు కూడా
?నాడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని నేడు బిగించడమేంటీ
?ఆగస్టు 5న విద్యుత్ ఆఫీసుల ఎదుట ధర్నా
? పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణంలో 2సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే
? సంపద సృష్టిస్తామంటూ 1.70 లక్షల కోట్లు అప్పులా
? సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ







**బాపట్ల - నవభూమి :** కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందున మాది డబుల్ ఇంజిన్ సర్కారు అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం అని, మీ ఇంజిన్ కు బోల్టులు బిగించేందుకు ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఘాటుగా స్పందించారు. బుధవారం అద్దంకి పట్టణంలో సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభలు అట్టహాసంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని సిపిఐ పార్టీ భూపేష్ భవన్ నుంచి బంగ్లా రోడ్డు వరకు శ్రమ జీవుల మహా ప్రదర్శన జరిగింది. అనంతరం కామ్రేడ్ మానం వెంకటనారాయణ బహిరంగ సభ వేదిక వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రామకృష్ణతో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీ మహాసభలు ప్రతి మూడేళ్లకు ఒకసారి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా అద్దంకిలో సీపీఐ బాపట్ల జిల్లా 2వ మహాసభలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సీపీఐ శ్రేణులు ఆగస్టు 23న ఒంగోలులో జరిగే రాష్ట్ర 28వ మహాసభలకు కూడా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ దఫా నిర్వహిస్తున్న మహాసభలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈఏడాది డిసెంబర్ 26 నాటికి సీపీఐ పార్టీ శత వసంతాలోకి అడుగిడుగుతోందని ఆనందం వెలిబుచ్చారు. భారతదేశంలో రెండే పార్టీలు ఘనత సాధించాయని, వాటిలో మహాత్మాగాంధీ నేతృత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీనే వందేళ్లు మైలురాయి చేరుకుందని గుర్తు చేశారు. ఈ నూతనోత్సాహంతో విజయవాడలో అంతర్జాతీయ సెమినార్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదవాడు అలాగే ఉన్నారని, రైతాంగం అప్పులపాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే చేతివృత్తుల సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. మూడు దఫాలుగా బిజెపి సర్కార్ కేంద్రంలో అధికారంలో ఉండి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. మోదీ నాయకత్వంలో 2.3 శాతం మాత్రమే దేశంలో పేదరికం ఉందని అంటున్నారు. అదే జరిగితే ఉచితంగా బియ్యం, నిత్యవసర వస్తువులు ఎందుకు పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. నేటికీ కూడు, గూడు, విద్య, వైద్యం అందనివారు కోట్లాదిమంది ఉన్నారని పేర్కొన్నారు. నానాటికి కష్టజీవుల జీవితాలు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. 55 శాతం మంది ప్రజలు వ్యవసాయం కోసం బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకొని వాటిని తీర్చలేక అప్పుల ఊబిలో చిక్కుకొన్నారని తెలిపారు.

? లిఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడా..లి

2014లో మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని నిలదీశారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీలను సైతం భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అవినీతి, లంచం లేకుండా ఏ ఒక్క పనీ జరగడంలేదని మండిపడ్డారు. దేశ సంపద ఒకరిద్దరు చేతుల్లో కేంద్రీకృతమై ఉందని, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారి ఆస్తులను కూడబెట్టారని విమర్శించారు. ఈ విధానాన్ని వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ రూపొందించి పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సీపీఐకు అధికారం లేదని కొందరు అంటున్నారు. అయితే ఇది ప్రజల, శ్రమజీవుల పార్టీ. అధికారం లేకపోయినా ప్రజాబలం ఉందని ఇటీవల కాలంలో జరిగిన ధర్నాకు వచ్చిన 30కోట్ల మంది ప్రజలే నిదర్శనం అన్నారు. 146 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నింపేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, ఇది లౌకిక రాజ్యాంగమని ఇలాంటి ఇక్కడ పనిచేయవన్నారు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో బీజేపీ తరఫున సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఆ పనికి సరిపడరని పవన్ తో చేయించడం ఎన్డీయే కుట్రలో భాగమేనన్నారు. అన్ని మతాల సమ్మేళనంగా ఉన్న భారతదేశాన్ని హిందుత్వ దేశంగా మార్చేందుకు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

-గత వైసీపీకి ఇచ్చిన తీర్పే రేపు కూటమికి కూడా..

గత వైసీపీ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి పోలీసు రాజ్యాంగాన్ని అమలు చేసిందని దుయ్యబట్టారు. నాడు జగన్ జనాల్లోకి రాకుండా, తనను ఎవరూ కలవకుండా కేవలం బటన్ నొక్కుతూ కాలయాపన చేశారని ఎద్దేవా చేశారు. రోడ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు వంటివి ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని చెప్పారు. దాని ఫలితంగా ప్రజలు ఆయన పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన చూస్తే అభివృద్ధి జాడలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. 164 సీట్లతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ పాలనలో రూ. 15480 కోట్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఎన్నడూ చూడలేదన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పారు. నేడు అవే మీటర్లు బిగించాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ విషయంలో అద్దంకి ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ పాత్ర ఏమీ లేదని, అంతా సీఎం చంద్రబాబుదే అన్నారు. ఇదిలాగే కొనసాగితే జనం మీ డబుల్ ఇంజిన్ కు బోల్టులు బిగించే పరిస్థితి తొందర్లోనే ఉందని హెచ్చరించారు. నాడు జగన్ ప్రభుత్వం ఆదానితో సోలార్ అగ్రిమెంట్ చేసుకుంటే తప్పుపట్టారు. ఈరోజు అదే వ్యక్తితో అగ్రిమెంట్ చేసుకోవడం ఏమిటని నిలదీశారు. లిమహిళలకు డబ్బులు ఇస్తే ఏపీ అమ్మేయాలా.. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పారు. తీరా ఆ పథకం అమలు చేయాలంటే ఏపీని అమ్మేయాలని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమలు చేయలేని హామీలు ఎందుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 40 ఏళ్లుగా సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్న సీఎం చంద్రబాబు పాలనలో చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందన్నారు.